# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- బాహాటంగా యువకుల మద్దతు
- ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25: మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తున్నదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గ్రామాల్లో ప్రచారం చేస్తున్న క్రమంలో యువకులే బాహాటంగా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక స్టార్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ వస్తే మూడుగంటలే కరెంటు ఇస్తామని అమెరికాలో రేవంత్ చెప్పిన మాటలను రైతులకు విడమరిచి చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో స్వయంగా వ్యవసాయ మంత్రి ఐదుగంటల కంటే ఎక్కువ కరెంటు ఇవ్వలేమని చేతులెత్తేసిన సందర్భాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలిచ్చిన విషయాన్ని ఠాణాలో పోలీసులను, గ్రామపంచాయతీలో కార్యదర్శులను, దవాఖానలో డాక్టర్లను అడిగితే తెలుస్తుందని చెప్పారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. వారి ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించాలని సూచించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రూపొందించి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్నదని స్పష్టం చేశారు. ఆర్థికంగా ప్రతి రైతు ఎదిగినందువల్లే తన స్వగ్రామమైన ఓ చిన్న గ్రామంలో ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ట్రాక్టర్లను కొనుగోలు చేయగలిగారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడారు. ప్రతి కార్యకర్త కూడా మనస్పర్థలను పక్కన పెట్టి సమన్వయంతో పని చేయాలని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు విడమరిచి చెప్పాలన్నారు. పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపైనే ఉన్నదని గుర్తు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, పార్టీ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలు

- మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్



జంగపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్

గన్నేరువరం, అక్టోబర్ 25: కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలని, పగటి వేషాలు వేస్తూ ప్రజలను మాయమాటలతో మోసం చేయాలని చూస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని జంగపెల్లి గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేయడం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం కాంగ్రెస్, బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సామాన్య ప్రజానీకానికి అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద సభలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, సర్పంచ్ అటికం శారదాశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాటలే

- ఆ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎక్కువ.. ఓట్లు తక్కువ
- రాహుల్ గాంధీ పర్యటన అట్టర్ ఫ్లాప్
- ఆయనకు దోశలేయడానికి టైమున్నది.. కానీ అంజన్న దర్శనానికి లేదా..?
- కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష
- చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- మధురానగర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



మధురానగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 25: నియోజకవర్గంలో ఇప్పటికీ కాంగ్రెస్‌కు అభ్యర్థి ఖరారు కాలేదని, ఆ పార్టీలో ఉండేది కుర్చీల కొట్లాటలే కానీ ప్రజా సంక్షేమం కాదని చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి అభ్యర్థులు ఎక్కువ, వాళ్లకు వచ్చే ఓట్లు తక్కువని ఎద్దేవా చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాహుల్‌గాంధీ పర్యటన అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, పట్టుమని 500 మంది కూడా లేరని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మధురానగర్‌లో బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని సుంకె రవిశంకర్ ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావును సీట్లో కూర్చోబెట్టి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన రాహుల్‌గాంధీకి రోడ్లపై దోశలు వేయడానికి సమయం దొరికింది కానీ భక్తుల కొంగు బంగారం కొండగట్టు అంజన్నను దర్శించుకోవడానికి సమయం లేదని సుంకె రవిశంకర్ ఎద్దేవా చేశారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి చావులే ఉన్నాయని గుర్తు చేశారు. ఐదు గ్యారెంటీలతో కర్నాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసిందన్నారు. ₹400 ఉన్న సిలిండర్ ధరను ₹1200 చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, బీజేపీలు చేసిందేమీ లేదని, ఆ పార్టీలు అధికారంలోకి వస్తే పేదలను కొట్టి పెద్దలకు పెడతారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, మాట ఇచ్చి మడమ తిప్పని నాయకుడు కేసీఆర్ అని, బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను తప్పకుండా అమలు చేసి తీరుతారని స్పష్టం చేశారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ శ్రీరాం మధుకర్, జడ్పీటీసీ పుల్కాం అనురాధానర్సయ్య, సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, ఆర్బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పుల్కాం గంగన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, వైస్ చైర్మన్లు వేముల భాస్కర్, సామంతుల శ్రీనివాస్, సర్పంచులు వేముల లావణ్యఅంజి, మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, కంకణాల విజేందర్‌రెడ్డి, దోర్నాల హన్మంతరెడ్డి, ముక్కెర మల్లేశం, ఆకుల శంకరయ్య, జోగు లక్ష్మీరాజం, ఎండీ నజీర్, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, ద్యావ మధుసూదన్‌రెడ్డి, నాయకులు రేండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్, వంగల మల్లికార్జున్, ఆకుల మధుసూదన్, అట్ల శేఖర్‌రెడ్డి, తోట మహిపాల్, పంజాల ఆంజనేయులు, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, సుంకె అనిల్, ఇరుగురాల రవి, పెంచాల చందు, మామాడిపెల్లి అఖిల్ గంగాధర సంపత్ తదితరులు పాల్గొన్నారు.



బొల్లారంలో వృద్ధులను ఓటు అడుగుతున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

# కారుకు ఓటేస్తేనే 24 గంటల కరెంట్

- కాంగ్రెస్‌కు వేస్తే 3 గంటలే
- ప్రజలారా ఆలోచించి ఓటేయండి
- మంచి చేసిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయండి
- ఆయన పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష
- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

వేములవాడ రూరల్, అక్టోబర్ 25 : సాగుకు 24 గంటల కరెంట్ కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలని వేములవాడ నియోజకవర్గ ఓటర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటే వస్తదని, అందుకు కర్ణాటకే మంచి ఉదాహరణ అని చెప్పారు. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, హన్మాజీపేట, బొల్లారం, మల్లారం, జయవరం గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఆయాగ్రామాల్లో ప్రజలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతాంగం కోసం రైతుబంధు, రైతుబీమా, ఫ్రీ కరెంట్ లాంటి స్కీంలను అమలు చేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మళ్లీ గెలిస్తే రైతు బంధు ఎకరానికి రూ. 16 వేలు, కేసీఆర్ బీమా, తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, ప్రతి మహిళకు రూ 3 వేల గౌరవ భృతి, రూ 400కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అక్కడి ప్రజలను నిలువునా వంచించిందని దుయ్యబట్టారు. 5 గంటల కరెంట్ ఇస్తూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేదంటే ఇక్కడ కూడా అంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితులు వస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, సీనియర్ నేతలు ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ బండ మల్లేశం, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, సర్పంచ్‌లు జంకె విజయ, సుద్దాల లచ్చయ్య, పండుగ తిరుపతి, ఎంపీటీసీ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం చైర్మన్ ఏశ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లచ్చిరెడ్డి, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతో జీఎస్ఈ సంస్థ(జర్మనీ) చైర్మన్ థామస్ బృందం

# సిరిసిల్ల వెరీ 'స్మార్ట్'

- పదేండ్లలో అద్భుత ప్రగతి
- జీఎస్ఈ సంస్థ(జర్మనీ) చైర్మన్ థామస్ ప్రశంసలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25: 'సిరిసిల్ల స్మార్ట్ సిటీని తలపిస్తున్నది. పదేండ్లలో అద్భుత ప్రగతి సాధించింది. సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి కేటీఆర్ చొరవతోనే ఇదంతా సాధ్యమైంది.' అంటూ జీఎస్ఈ సంస్థ(జర్మనీ) చైర్మన్ థామస్ ప్రశంసల వర్షం కురిపించారు. స్టడీ టూర్‌లో భాగంగా సిరిసిల్లకు వచ్చిన జీఎస్ఈ టీంకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ బుధవారం తన నివాసంలో తేనీటి విందునిచ్చారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ, తమ సంస్థ స్టడీటూర్‌లో భాగంగా రెండేండ్లకోసారి సిరిసిల్లలో పర్యటిస్తున్నామని తెలిపారు. పట్టణంలో తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి జరగడం గొప్ప విషయమన్నారు. అనంతరం జిందం కళ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ, దసరా పండుగల విశిష్టతను జీఎస్ఈ బృందానికి తెలియజేసినట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధతో సిరిసిల్లలో మెడికల్, అగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుతో ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దారన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా బైపాస్, లింక్ రోడ్లను అభివృద్ధి చేశారన్నారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీవైనగర్ చర్చి ఫాదర్ శ్యాంకల్వాల్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, దూస శ్రీకాంత్ పాల్గొన్నారు.